ప్రజాశక్తి

గురువారం 25 జులై 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విధులు కత్తి మీద సామే...

- రాష్ట్రంలో ఒక పార్టీ, స్థానికంగా మరో పార్టీ అధికారం
- తిష్ట వేసిన సమస్యలెన్నో..!
- నేడు విఎంసి నూతన కమిషనర్‌గా ధ్యానచంద్ర బాధ్యతలు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా హెచ్‌ఎం ధ్యానచంద్ర గురువారం ఉదయం పది గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఐఎఎస్‌ల బదిలీల్లో భాగంగా తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తున్న ధ్యానచంద్ర విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఉద్యోగోన్నతిపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా వెళ్లారు. విఎంసికి నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ధ్యానచంద్ర స్వరాష్ట్రం కర్ణాటక కాగా 2017 ఐఎఎస్ ఎపి క్యాడర్‌కు చెందిన వారు. గతంలో 2019-20 ప్రాంతంలో కరోనా సమయములో విజయవాడ సబ్ కలెక్టర్‌గా కూడా ధ్యానచంద్ర పని చేశారు. ఈ నగరంతో ఎంతో కొంత సంబంధాలు కూడా ఉన్నాయి. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయాల నేపద్యంలో నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించడం అంటే ఒక రకంగా 'కత్తిమీద సామేనని' చెప్పక తప్పదు. నగరపాలక సంస్థలో అత్యధిక మెజార్టీ సభ్యులతో వైసిపి పాలకవర్గం ఉంది. రాష్ట్రంలో టిడిపి దాని మిత్రపక్షాల ప్రభుత్వం ఉంది. విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల్లో టిడిపి, బిజెపి ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఇటువంటి రాజకీయ పరిస్థితులను ఇటీవల కాలంలో ఏ కమిషనర్‌కు కూడా ఎదురు కాలేదని విఎంసిలోని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. అటు రాష్ట్రంలో... ఇటు విఎంసిలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బాధ్యతలు నిర్వర్తించే క్రమంలో ఆచరణలో అనేక సమస్యలను సహజంగా నూతన కమిషనర్ ఎదుర్కోవాల్సి వస్తుందనే చర్చ (మిగతా 2లో)

కలెక్టర్‌ను కలిసిన విఎంసి కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా హెచ్‌ఎం ధ్యానచంద్రను నియమించింది. ఈ క్రమంలో బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ కాంపు కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ సృజనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మినీ రైస్ మిల్లును ప్రారంభిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ సృజన

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మేధోమధన సదస్సులో కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-విజయవాడ

ఆదాయ సృష్టితో ఆర్థిక సాధికారత దిశగా నడిపించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సూచించారు. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సెర్ప్, డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో మహిళా సారథ్య పరిశ్రమలపై ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను, మేధోమధన సదస్సును కలెక్టర్ డా. జి.సృజన, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపి), ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ) తదితరాల ద్వారా రాయితీపై రుణాలు పొంది ప్రారంభించేందుకు అందుబాటులో ఉన్న వివిధ వ్యాపార నమూనాలను ప్రదర్శించారు. వ్యవసాయ డ్రోన్లు, బిందు సేద్యం స్ప్రింకర్లు, మినీ రైస్ మిల్, కేటరింగ్ యూనిట్, స్వీట్‌షాప్ యూనిట్ వంటి దాదాపు వంద రకాల యంత్రాలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేసి యూనిట్ వ్యయం, బ్యాంకుల ద్వారా లభించే రుణం మొత్తం, రాయితీ మొత్తం తదితరాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించే ఏర్పాట్లు చేశారు. మేధోమధన సదస్సు సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న పథకాలు, వాటికి దరఖాస్తు చేసుకునే విధానం, యూనిట్ల ఏర్పాటు విధివిధానాలు తదితరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పది వేల యూనిట్ల ఏర్పాటు దిశగా అడుగులేస్తున్నామని, వీటిలో దాదాపు ఐదు వేల యూనిట్లు సెర్ప్, డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏర్పాటు జరిగేలా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. పథకాల ద్వారా బ్యాంకు రుణాలు పొందే విధానం, దరఖాస్తు విధానం, సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పన తదితరాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నామని, అదే విధంగా వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి సెర్ప్ డిజిఎం (బ్యాంకు లింకేజీ) ఎం.కేశవకుమార్, స్త్రీ నిధి ఎమ్‌డి నాంచారయ్య, పీఎంఎఫ్ఎంఈ జెడ్ఎం జనార్ధన్, వ్యవసాయ అధికారి సాకా నాగమణెమ్మ, పశు సంవర్థక అధికారి డా. కె.విద్యాసాగర్, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభానీ, నైపుణ్యాభివద్ధి అధికారి నరేష్ వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాటల బడ్జెట్‌ను వ్యతిరేకించండి

- సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి నరసింహారావు
- కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ బందరులో నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రానికి మాటలతో సరిపెట్టిన కేంద్ర బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలని, ఇది పూర్తిగా తిరోగమన బడ్జెట్ అని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం బందరు కోనేరు సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కార్పొరేట్ల ఖజానాలను నింపే విధంగా బడ్జెట్ కనిపిస్తుందని విమర్శించారు. కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాల ఊసేలేదన్నారు. ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణం, విభజన హామీల విషయంలో మాటలతో సరిపెట్టారన్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు పలు ఆర్థిక సంస్థల ద్వారా ఇప్పిస్తామని మాత్రమే కేంద్రం చెప్పిందన్నారు. గత పది సంవత్సరాల నుండి విభజన చట్టం ప్రకారం నిధులు కేటాయించకుండా బిజెపి నిర్లక్ష్యం చేసిందని, ఈ బడ్జెట్‌లోనూ ఆశించిన రీతిలో కేటాయింపులు లేవని విమర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ పేద ప్రజలు బతకటానికి అవసరమైన నిత్యావసర సరుకుల ధరలు తగ్గింపు, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయింపులపై స్పష్టమైన హామీ ఇవ్వలేదన్నారు. విద్య, వైద్యం, యువకుల ఉపాధికి నిధులు కేటాయించాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.వి.గోపాలరావు, మర్రపు పోలినాయుడు, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి ఎన్.ఎస్.నారాయణ, ఎల్‌ఐసి ఏజెంట్లు ఆర్గనైజేషన్ జోనల్ నాయకులు కె.రాజారావు, ఐద్వా నగర కార్యదర్శి కె.సుజాత, జిల్లా కమిటీ సభ్యులు పి.లక్ష్మి, సిపిఎం నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు, ఎండి యునస్, కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ బెనర్జీ, బిల్డింగ్ యూనియన్ నాయకులు వివి రమణారావు, రైతు సంఘం నాయకులు ఈడే రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి నరసింహారావు

గ్రంథాలయాలను ఆధునీకరించాలి

వార్త 8లో

విజయవాడలో అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణంలకు నివాళులర్పిస్తున్న సాహితీ వేత్తలు

జెవివి ఆధ్వర్యంలో కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్లో జరిగిన గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న రచయిత అనిల్ డ్యానీ

గుర్రం జాషువా వర్ధంతి

వార్త 4లో

ప్రజలకు మంచినీటిని అందించాలి

వివింసి ఇన్చార్జి కమిషనర్ మహేష్

ప్రజాశక్తి-విజయవాడ: సురక్షితమైన మంచినీటిని నగర ప్రజలకు సరఫరా చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలనిఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ ఆదేశించారు. ఆయన తన పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం సర్కిల్ 2, పరిధిలో ఉన్న 58వ డివిజన్లో గల ఇంద్ర నాయక్ నగర్, నందమూరి నగర్, కనకదుర్గ నగర్ వాటర్ ట్యాంక్ పర్యటించి క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా పరిశీలించారు.ప్రజలకు శుద్ధమైన సురక్షితమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో విజయవాడ నగరపాలక సంస్థ ప్రతిరోజు చేస్తున్న నీటి పరీక్షలను మంగళవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజల ఇంటి వద్ద సేకరించిన నీటి నమూనాలతో రేసిడ్యువల్ క్లోరిన్ పరీక్ష పరిశీలించారు. అదే పరిధిలో గల వాటర్ ట్యాంక్ లో ఉన్న నీటిని కూడా పరిశీలించి ప్రజలకు తాగునీటి సరఫరాలో సురక్షితమైన త్రాగునీటినే సరఫరా చేసేటట్టు నిరంతర పరీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

పసి పిల్లల మానసిక వికాసం, వారి అభివృద్ధికి తొలి మెట్టుగా పని చేసే అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని స్పెషలాఫీసర్, నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ కోరారు. జోనల్ కమిషనర్ వన్ రమ్య కీర్తన తో కలిసి స్పెషలాఫీసర్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ఉన్న 225, 226 సచివాలయాలు, శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు ఎలిమెంటరీ పాఠశాల, బాప్టిస్ట్ పాలెం యుపిహెచ్‌సి, కేదరాశ్వర్‌పేటలోని అంగన్వాడి కేంద్రాలు, ఎస్‌సి సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా 225, 226 సచివాలయాలు పర్యటించి సచివాలయంలో ఉన్న అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, పరిశీలించారు సచివాలయం సిబ్బందితో మాట్లాడి డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహణ, త్రాగునీటి పరీక్షలు గురించి కచ్చితంగా చేయాలని తెలిపారు. తదుపరి శ్రీ వెలగపూడి లక్ష్మణ దత్తు ఎలిమెంటరీ స్కూల్ లో పర్యటించి పిల్లలతో మాట్లాడి వారిని గణితంలో ప్రశ్నలు అడిగారు, స్కూల్లో ఉన్న మరుగుదొడ్లను, స్కూల్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. అనంతరం కేదారేశ్వరపేట-2, కేదారేశ్వరపేట-3, లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పర్యటించి అక్కడ పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం, దినదిన మెనూ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు పర్యటించి జరుగుతున్న ఇమ్యునైజేషన్, ప్రతిరోజు ఎంతమంది ఒపికి వస్తున్నారు, వారికి ఎటువంటి ట్రీట్మెంట్‌ని ఇస్తున్నారు అని పరిశీలించారు. చివరగా ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులతో మాట్లాడారు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఇచ్చే ఆహారంలో నాణ్యత మరుగుదొడ్లలో పరిశుభ్రత ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. వార్డెన్ రూమ్ లో ఉన్న రిజిస్టర్ లను చూశారు, మూమెంట్ రిజిస్టర్ కచ్చితంగా పాటించాలని, ప్రతి విద్యార్థి ఇన్ అండ్ అవుట్ కచ్చితంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

నీటి నమూనాలను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్

సిఆర్‌డిఏ అధికారులను నిలదీసిన రైతులు

ప్రజాశక్తి-తాడేపల్లి: సీడ్ యాక్సిస్ రోడ్డు కోసం భూమి హద్దులు నిర్ణయించడానికి సిఆర్‌డిఏ డిప్యూటీ కమిషనర్ ఎం.విశ్వేశ్వరనాయుడు సిబ్బంది బుధవారం అమరావతి కరకట్ట వెంబడి గల రైతుల భూముల్లోకి కొలతలు వేయడానికి వచ్చారు. అప్పటికే పెద్దఎత్తున గుమికూడిన రైతులు కొలతల ప్రక్రియను అడ్డుకున్నారు. ఉండవల్లి భూముల్లోకి ఎవరు రమన్నారని ప్రశ్నించారు. మా అంగీకారం లేకుండా మా భూముల్లోకి ఎలా వస్తారని నిలదీశారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఫోన్ సమాచారం ద్వారా కొంతమంది రైతులకు తెలిపి రైతుల భూముల్లోకి కొలతలకు వచ్చే పద్ధతి ఇదేనా అని ప్రశ్నించారు. అధికారులతో రైతులు పెద్దఎత్తున వాగ్వివాదానికి దిగారు. ఉండవల్లి భూములు పూలింగ్‌లో ఇవ్వలేదని రైతులు గుర్తుచేశారు. పూలింగ్‌లో ఇవ్వని భూములను మీరెలా తీసుకుంటారని అధికారులను నిలదీయడంతో అటువైపు నుంచి సమాధానం రాకపోవడంతో రైతులు మరింత ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు. సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణానికి తమ భూమి ఎంత పోతుందో తెలపాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సీడ్ యాక్సిస్ రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు రాజధానిలో ఎక్కడ కోరితే అక్కడ 1450 గజాలు ఇస్తామని డిప్యూటీ కమిషనర్ రైతులకు చెప్పారు. దీనికి కూడా రైతులు అంగీకరించలేదు. రైతులకు ఇష్టమైతేనే భూములు తీసుకుంటామని, లేదంటే వేరే ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తామని అధికారులు చెప్పిన వాదనను రైతులు కొట్టిపారేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కె.ఈశ్వరరెడ్డి, డి.సాంబశివరావు, ఠాగూర్, అనంతశివరావు, జి.శ్రీనివాసరావు, ఎం.అంజిరెడ్డి, కె.నరేంద్రరెడ్డి, అశ్వినికుమార్, ఎస్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

విధులు కత్తి మీద సామే...

జరుగుతుంది. "కరవమంటే కప్పకు కోపం..విడవమంటే పాముకు కోపం' అనే సామెత మాదిరిగా... రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేలు చెప్పినట్లు ఫాలో అయితే స్థానిక వివింసిలో అధికారపక్షంగా ఉన్న వైసిపికి నచ్చకపోవచ్చు. ఇష్టపడకపోవచ్చు..అలాగే వైసిపి పాలకవర్గం చెప్పిందని కమిషనర్ చేస్తే ...అది ఎమ్మెల్యేలకు, పై స్థాయి అధికారులు, చివరకు రాష్ట్ర ప్రభుత్వానికి కూడా నచ్చకపోవచ్చు. రాష్ట్ర రాజధాని అమరావతికి అతి సమీపంలో, అత్యంత ప్రాధాన్యత కల్గిన, వివిఐపిలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు అత్యధిక మంది విజయవాడ నగరం పరిధిలోనే నివాసాలుండటం, రోజు వారీ కార్యకలాపాలలో భాగంగా ఈ నగరం గుండానే రాకపోకలు జరుపుతుంటారు. మరొక వైపున ఇక్కడే రాష్ట్ర గవర్నర్ నివాసం కూడాను. అత్యంత ప్రాధాన్యత కల్గిన నగరంలో కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించే క్రమంలో ఎంతో బాధ్యతాయుతంగా, చిత్తశుద్ధితో, రాజకీయాలకతీతంగా నగరపాలక సంస్థ తరుపున నగర ప్రజలకు అవసరమైన సేవలను అంధించడంలో, నగరాభివృద్ధిలో నగర కమిషనర్‌గా ప్రధాన బాద్యత ఉంటుంది. అయితే నగరంలో నెలకొన్న రాజకీయవైరిపక్షాల కారణంగా పూర్తి స్తాయిలో కేంద్రీకరించి, బాధ్యతలు నిర్వర్తించాలంటే పెద్ద టాస్కేనని అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు వ్యక్తం చేస్తున్నారు. మరొక వైపున నిండుకున్న వివింసి ఖజానా...ఎదురు చూస్తున్న కోకొల్లల సమస్యలు....సుడిగుండంలో నగర ప్రజలు...పన్నుల భారాలు, ఆగిపోయిన అభివృద్ధి పనులు...భారీ మొత్తంలో చెల్లించాల్సిన బిల్లులు...వీటన్నింటి నేపథ్యంలో ఇక్కడ పని చేయాలంటే ఒక రకంగా "కత్తిమీద సామేనని" చెప్పక తప్పదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, నగర ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న సీజనల్ వ్యాధులు, పెరిగిపోయిన దోమల బెడద, కలుషితం అవుతున్న నీరు, డయేరియా సోకి 9 మంది వరకు మృతి చెందిన సంఘటనలు వీటిని కూడా పరిష్కరించాల్సి ఉంది. మరీ ముఖ్యంగా వివింసిలోని ఆయా శాఖల్లో పాతుకుపోయిన అవినీతి అక్రమాలు...వెంటాడుతున్న సిబ్బంది కొరత, శానిటేషన్ సిబ్బంది కొరతతో కొండ ప్రాంతాలు, మురికివాడలు తదితర ప్రాంతాల్లో అధ్వాన్నంగా తయారయిన శానిటేషన్, పొంగిపొర్లుతున్న యుజిడి మ్యాన్ హెూల్స్, రూపురేఖలే లేని డ్రైయినేజీ కారణంగా రోడ్లపై ప్రవహిస్తున్న వర్షపునీరు, కనీసంగా పూర్తి స్థాయిలో షిట్టు తీయించలేని వైనం, ఆగిపోయిన వందల కోట్ల అభివృద్ధి పనులు, ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికుల సమస్యగామారిన ఉపాధి అవకాశాలు ..ఇలా అనేక సమస్యలు నూతన కమిషనర్‌కు ఎదురుచూస్తున్నాయి.

వికలాంగులకు అండగా ఉంటాం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: వికలాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆత్మస్థైర్యం, విశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు దారెల్లి కుమారికి రూ.1.15 లక్షల విలువైన మూడు చక్రాల మోటార్ వాహనాన్ని కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వారికి అవసరమైన ఉపకరణాలు ట్రై సైకిళ్లు, లాప్‌టాప్‌లను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపకరణాలకు వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. వికలాంగులకు కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, బదిరి, మూగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, టచ్ ఫోన్లు, బ్యాంకుల నుండి రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి. కామరాజు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎంను కలిసిన సిపి

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు బుధవారం డిప్యూటీ సిఎం కె.పవన్‌కల్యాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని డిప్యూటీ సిఎం క్యాంప్ కార్యాలయంలో పవన్‌కళ్యాణ్‌కు పుష్పగుచ్చం అందజేశారు.

ఇవిఎం గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి-విజయవాడ: సాధారణ తనిఖీలలో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.సజన పరిశీలించారు. గోడౌన్ కు వేసిన సీల్డ్‌లను, ఈవీఎంల రక్షణ భద్రత కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివి ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపించవలసి ఉంటుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. తనిఖీలో డిఆర్ఓ వి. శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ ఎం.దుర్గాప్రసాద్, రూరల్ తహసీల్దార్ జాహ్నవి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 274/2021

Between:
Karni Appa Rao @ Pedakapu
...Plaintiff
AND
Karni Venkata Rao and Others
...Defendants

D-3: Karni Srinu, S/o. Venkata Rao, Hindu, aged 25 years, Employment, R/o. H.No. C-1-4, D.No. C-1-4, SAF of Vambay Colony, Ajit Singh Nagar, Vijayawada, Krishna District.

D-4: Sadhanala Vani, W/o. Satish Kumar, Hindu, aged 48 years, House Wife, R/o. H.No. C-1-4, D.No. C-1-4, SAF of Vambay Colony, Ajit Singh Nagar, Vijayawada, Krishna District.
...3, 4 Defendants

పై నెంబరు దావాలో 3, 4 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 05-8-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **జి.ఎస్.ఎస్.మురళీమోహన్**
16-7-2024 అడ్వకేట్, రాజమండ్రి

CHANGE OF NAME

I, **DUKKE SIVA NAGA VARA PRASAD** S/O VENKATESWARA RAO R/o 2-36/1, Seri narasanna palem, Hanuman Junction, Bapulapadu (M), Krishna Dist. (A.P.) – 521105 Do hereby Afrim and declare that I have embraced Islam and renounced Hinduism with effect from 21st January, 2018. hence I have changed my name to **MUHAMMAD FAROOQ** forever.

CHANGE OF NAME

I, **NAMMI APPALA SWAMY** S/O ELLANNA R/O 6-185, S. C. Colony, Mantada, Pamidimukkala Mandal, Krishna Dist. (A.P.) –521256. Do hereby Afrim and declare that I have embraced Islam and renounced Hinduism with effect from 21st January, 2018. hence I have changed my name to **MUHAMMAD SAMIULLAH** forever.

NOTICE

IN THE COURT OF THE PRL. DIST. JUDGE: GUNTUR
T.O.P.No: 1463 / 2022

Between:
Smt.Pachava Subba Rathnam and Others.
....Petitioners
And
M/s.Santhi Housing Plots Owners Welfare Association, Rep.by its Secretary Smt. R. Suhasini & Others. .... Respondent's

To,
R-4: Chennamsetty Prasada Rao, S/o. Subbarao, R/o.Door No. 45-13-9, Devineni Nagar, Gunadala, Machavaram, Vijayawada, NTR Dist.,
R-9: Neelapu Baby Sarojini, W/o. Kondaiah, R/o.Door No.47-10-13/A, Pulleti katta Road, back side of post office, Gunadala, Machavaram, Vijayawada, NTR Dist.,
R-10: Neelapu Nageswara Rao, S/o. Anjaneyulu, R/o. Door No.47-7-41, ESI Hospital Road, back side of Zin, Gunadala, Machavaram(Po), Vijayawada, NTR Dist.
R-15: Nerella Sairam Krishna, S/o.Nerella Venkateswara Rao, R/o. Door No. 1-3/24-23/4G, Sri Surya Building, Aravind Street, Kamakoti Nagar, Vidyadharapuram, Vijayawada, NTR Dist.
R-22: Shaik Sanavullah, S/o. Shaik Amanullah, R/o.Door No. 40-1-63, Opposite Bezawada motors, Near Benz Circle, Vijayawada, NTR Dist.,
R-29: Nagoti Seshubabu, S/o. Venkata Rama Rao, R/o. Door No. 9-19-8/1, Pothina Appanna Street, Kothapet, Vijayawada, NTR Dist.
R-33: Kolukula Jayanthi, D/o.Himagiri Rao, R/o.Pedanna(V), Machilipatnam Rural, Kirshna Dist.
R-37: Jandhayala Vijaya Kumar, S/o. Subrahmanyam R/o.Door No.23-4-30, Kakaraparthivari Street, Satya Narayanapuram, Vijayawada Urban, NTR Dist.
R-46: Banka Apparao S/o. Late Banka Guruvulu, R/o.Door No. 40-1-93, Model super Bazar Street, Benz Circle, Kanna Nagar, Venkateswara Puram, Vijayawada, NTR Dist.
R-48: Chitturi Vani W/o.Suresh, R/o. Door No.16/230 - 5A, Satya Narayana Puram, Gudivada Town, Krishna Dist.

పైనెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్లకి నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్లు **ది.14-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టువారిఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

గాదంశెట్టి రామకృష్ణ
పిటీషనర్స్ తరపు న్యాయవాది, మంగళగిరి, గుంటూరు. సెల్: 9848504078

గుర్రం జాషువాకు ఘన నివాళి

గుడివాడలో...



తోట్లవల్లూరులో..

ప్రజాశక్తి - గుడివాడ : సాంప్రదాయ అభ్యుదయకవి, పద్మభూషణ్, గుర్రం జాషువా తన సాహిత్యంతో ప్రజల హదయాలలో చిరంజీవిగా నిలిచిపోయాడని ప్రముఖ సినీ నిర్మాత, జాషువా సాంస్కతిక వేదిక (విజయవాడ) అధ్యక్షులు డి. యన్. రాజు అన్నారు. సాహితీస్రవంతి, సాహితీ మిత్రులు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సిఐటియూ కార్యాలయంలో సాహితీ స్రవంతి అధ్య క్షులు సురేంద్ర అధ్యక్షతన జరిగిన గుర్రం జాషువా 53వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా రాజు ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఆర్ కళాశాల విశ్రాంత చరిత్ర విభాగాది పతి కె.గాంధీ బాబు, అభ్యుదయ కవి వసుధ బసవేశ్వరరావు, సాహితీ వేత్తలు జి. మాల్యాద్రి, సి.హెచ్. రూప, ఎస్. శ్రీకుమార్, ఎం. ఫ్రాన్సిస్, బి.వి. శ్రీనివాసు, అభ్యుదయ కవి, వసుధ బసవేశ్వరరావు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం కవి బి.వి. శ్రీనివాసరావు జాషువా పై "వక దళిత పద్య కవి మరణించాడు" అనే కవిత చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహిత్యాభి మానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మహాకవి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా బుధవారం గుర్రం జాషువా విగ్రహానికి మండలం తెలుగు రైతు అధ్యక్షులు నేక్కలపూడి మురళి పూల మాలవేసి నివాళులర్పించారు. గ్రామ పార్టీ సెక్రెటరీ వల్లూరు రాంబాబు, పామర్రు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లూరు కుమార్, మాజీపంచాయత వార్డునెంబర్లు దర్శన్ ,పద్మజ, శివయ్య, టిడిపి నాయకులు తెలుగు నాని, జోజి, సురేష్ పాల్గొన్నారు.

రోడ్లుపై వీధి కుక్కలు

బాబోయ్ కుక్కలు..

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం బండారు గూడెం గ్రామంలో ఏ వీధిలో చూసిన కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, రోడ్డు మీద వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయని, వాటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని సిపిఎం గ్రామ నాయకులు బర్రె లెనిన్ బాబు పంచాయతీ అధికారులకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. వీధి కుక్కల వలన పిల్లలు ఆడవాళ్లు బయట రోడ్లపై నడవాలంటే భయం వేస్తుందన్నారు. ఇప్పటికే పలుసార్లు కుక్కలు పిల్లలు, ఆడవాళ్ళపై దాడి చేశాయని చెప్పారు. కుక్కలను పట్టించి అడవుల్లో వదిలి పెట్టాలని కోరారు. అదేవిధంగా వర్షాల కారణంగా డ్రైనేజీల్లో నీరు రోడ్లపైకి వస్తుందని, డ్రైనేజీల్లో పూడిక తీయించాలని కోరారు. పంచాయతీ అధికారులు స్పందించి పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు.

కౌలు రైతుల సమస్యలపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి- మొవ్వ : గత ప్రభుత్వం తెచ్చిన కౌలు రైతు చట్టాన్ని రద్దుచేసి 2011 భూ రైతుల చట్టాన్ని అమలు చేయాలని మొవ్వ మండలం పెడసనగల్లు గ్రామంలో కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ ఆధ్వర్యంలో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ భూ యజమానులు సంతకం తో సంబంధం లేకుండా, గ్రామ రెవెన్యూ అధికారులు కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులు ఇవ్వాలని పంట రుణాలు, పంట బీమా, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు అందేలా చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు చోడ బత్తిన వెంకటేశ్వరరావు, చోడ బత్తిన నాంచారయ్య,, కష్ణారావు, మెరుగు విష్ణు, ముద్దుల ప్రవీణ్ కటికల అనిల్, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, పలువురు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో రోడ్ల ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : జగనన్న కాలనీల్లో మౌళిక సౌకర్యాల లోపం లబ్ధిదారులకు శాపంగా మారుతోంది. కాలనీలోని రోడ్లు చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్నాయి. చల్లపల్లి మండలం కొత్తమాజేరులో జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో కనీసం రోడ్లు రోడ్లు లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని ఇళ్ళు పూర్తి కాకపోయినా కొంతమంది లబ్ధిదారులు కాలనీలో నివాసం ఉంటున్నారు. రహదారులు అభివద్ధి చేయకపోవటంతో గహ నిర్మాణాలు సక్రమంగా సాగటం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల మధ్య పిచ్చి మొక్కలు రెల్లి దుబ్బులు పెరగటంతో దోమల బెడద ఎక్కువగా ఉందని విచారం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని రోడ్లను యుద్ధ పాతిపదిక మీద నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. ఆవాసాల మధ్య రోడ్లు లేకపోవడంతో లబ్ధిదారులు రాకపోకలు సాగించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు.

పొలంబడిపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించి మంచి దిగుబడులు సాధించి, అధిక ఆదాయం పొందే విధంగా జిల్లాలో పొలంబడి (ఫార్మర్ ఫీల్డ్ స్కూల్)రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీకోసం సమావేశ హాలులో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాలపై జిల్లాస్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల మార్గదర్శకాలు సూచనలు పాటిస్తూ విత్తనం నుండి విక్రయం వరకు అవసరం మేరకు మాత్రమే ఎరువులు పురుగు మందులు వాడుతూ పంటలు పండించాలన్నదే పొలంబడి ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలో పొలంబడి కార్యక్రమాలు రొటీన్ గా కాకుండా ముఖ్యంగా గ్రామంలోనే ఉంటూ సొంతంగా సాగు చేసే ఆసక్తిగల రైతులను గుర్తించి క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ గా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన మీరు గ్రామస్థాయి వ్యవసాయ ఉద్యాన సహాయకులకు మార్గదర్శకం చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ పద్మావతి, సీనియర్ సైంటిస్ట్ సుధారాణి, డిడి మనోహర్, ఏడి కె శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

డీఎంఎఫ్ టీ నిధులతో చేపట్టిన పనులను పూర్తి చేయాలి

జిల్లా ఖనిజ ఫౌండేషన్స్ ట్రస్ట్ (డీ ఎం ఎఫ్ టీ) నిధులతో చేపట్టిన వివిధ అభివద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి జిల్లా ఖనిజ ఫౌండేషన్స్ ట్రస్ట్ నిధుల వినియోగంపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డీ ఎం ఎఫ్ టీ నిధులతో పలు అభివద్ధి పనులను చేపట్టడం జరిగిందని, అందుకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు ఇంకా మొదలుకాని పనులకు టెండర్ ప్రక్రియ మొదలు పెట్టి పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

27 నుండి పవిత్రోత్సవ మహోత్సవాలు

ప్రజాశక్తి- మోపిదేవి : మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి పవిత్రోత్సవ సహిత ఆషాడకతిక మహెూత్సవాలు జులై 27వ తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఆలయంలో ఈ సందర్భంగా చక్రధరరావు మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీ శనివారం నుంచి 30వ తేదీ మంగళవారం వరకు పవిత్రోత్సవ సహిత ఆషాడ కత్తిక మహెూత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 30న శాంతి కళ్యాణం సాయంత్రం ఐదు గంటల నుంచి నిర్వహిస్తామన్నారు. 30వ తేదీన శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా నిర్వహిస్తున్న మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, అష్టోత్తర కళాశాభిషేకము, లక్ష బిల్వార్చన, శాంతి కల్యాణములలో పాల్గొను భక్తులు రూ. మూడు వేలు నగదు 29వ తేదీ సోమవారం సాయంత్రం లోపు చెల్లించి, పాల్గొనాలని చక్రధరరావు భక్తులకు సూచించారు. కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా జరగబోవు పవిత్రోత్సవ సహిత ఆషాడ కత్తిక మహెూత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని చక్రధరరావు విజ్ఞప్తి చేశారు.

సైబర్ నేరగాళ్ల బెదిరింపులు

ప్రజాశక్తి-గుడివాడ రూరల్ : సైబర్ నేరగాళ్ల బెదిరింపులతో గుడివాడ మండలస్థాయి అధికారులు బెంబేలెత్తి పోతూ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఇటీవల గుడివాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణికి ఓ ఫోన్ వచ్చింది. ఆవతల వ్యక్తి నేను పలానా శాఖా కమిషనరును మాట్లాడుతున్నాను.. రూ.70 వేలు ఫోన్ పే చేస్తే మీకు తరువాత తిరిగి చెల్లిస్తానని, తాను కాలేజిలో ఉన్నానని కావాలంటే ప్రిన్సిపాల్‌తో మాట్లాడమని నమ్మబలికాడు. తొలుత ఆ అధికారిణి నిజమని నమ్మి కొంత సంసయించి ఈ విషయం ఉన్నతస్థాయి అధికారులకు తెలిపింది. అది ఫేక్ ఫోన్ అని తెలుసుకుని ఆమె ఫోన్‌ను స్విచ్ ఆపేశారు. అదే రోజు రాత్రి 9 గంటలకు ఫోన్‌ను స్విచ్ ఆన్ చేయగా మరలా ఆదే నెంబరు నుంచి ఫోన్ రావడంతో ఆమె భయపడిపోయారు. అలాగే ఈవోపీఆర్డీకి కూడా రూ.15 వేలు జమ చేయాలని ఫేస్‌బుక్‌లో మెసేజ్ రావడంతో ఆయన భయపడి విషయాన్ని ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువస్తే వెంటనే ఫేస్‌బుక్‌ను క్లోజ్ చేయమని వారు సూచించారు. రాజకీయ ఒత్తిడుల, మనీ ట్రాన్‌సాక్షన్స్ వల్ల నరసాపురం ఎంపీడీవో ఇటీవల కాలువలో పడి మృతి చెందిన విషమం తెలిసిందే. సైబర్ నేరగాళ్ల వల్ల కొంత మంది ఉద్యోగులు బాదితులు అయ్యారు కాని వారు బయటకు చెప్పుకోలేకపోతున్నారు. మనసులో మాదన పడుతూ పరువు పోతుందని, ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని భయపడుతున్నారు. సామాన్య ప్రజలనే కాదు ఉన్నత స్థాయి ఉద్యోగులను కూడా సైబర్ నేరగాళ్ల వదలడం లేదు.

విలువలతో కూడిన విద్యనందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఉన్నతమైన విలువలు కలిగిన సాంకేతిక విద్యను అందించడమే కాక ఉత్తమమైన మానవతా విలువలు అందించడం తమ కళాశాల ప్రత్యేకత అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. కరుణ కుమార్ తెలిపారు. 2024 ఎంసెట్ ద్వారా విద్యాసంవత్సరమునకు ఎస్ఆర్‌జిఇసిని ఎంచుకున్న విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మంగళవారం ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యతోపాటు జీవిత నైపుణ్యములపై శిక్షణా తరగతులు, యోగ, మ్యూజికల్ క్లబ్లు వంటి మానసిక వికాసానికి సంబంధించిన శిక్షణ కూడా ఇస్తామన్నారు. అనంతరం డాక్టర్ యలమంచి రోజాచే జెండర్ సెన్సి టైజేషన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్వైజర్ టు మేనేజ్మెంట్ డాక్టర్ పి రవీంద్రబాబు, డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కోదండ రామారావు, కార్యక్రమ కన్వీనర్లు గద్దర్ ఎల్ఆర్ శ్రీనివాస్ డాక్టర్ ఎస్ సురేష్ పాల్గొన్నారు.

యువతకు క్రీడలు అవసరం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ శిక్షణా కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వర్ధమాన క్రీడాకారులకు వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు కే.వి.ఆర్ కిషోర్ స్వాగతం పలికారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి జాతికి అందించేందుకు వాకర్స్ అసోసియేషన్, వాలీ బాల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రోత్సాహిస్తున్నట్లు అధ్యక్షులు కిషోర్, కార్యనిర్వాహక కార్యదర్శి ధనియాల నాగరాజు తెలిపారు. అలాగే త్వరలో అందరి సహకారంతో క్రీడా ప్రాంగణంలో క్రీడా ప్రేమికులకు అందు బాటులోకి "ఓపెన్ జిమ్" తెస్తున్నట్లు కిషోర్, నాగరాజులు తెలిపారు.

సహజ ఎరువులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-పమిడిముక్కల : సహజ ఎరువులను ఆవు పేడ, వేప పిండి లాంటివి ఎక్కువగా పొలాల్లో వాడాలని పమిడిముక్కల వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని కష్ణాపురం, మేడూరు గ్రామాలలో 'పొలంబడి' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి కషి వ్యవసాయ క్షేత్రం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అధిక ఖర్చులను తగ్గించుకొని భూమిని సారవంతంగా ఎలా ఉంచుకోవాలో పంటలు ఎలా పండించుకోవాలో తెలియజేశారు. వాతావరణానికి అనుకూలంగా పంటలు వేయడం, అధిక మోతాదులో ఎరువులు వాడకుండా సస్య సంరక్షణ పద్ధతులను వరి పంట పండించాలని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రేమ రంజని, సురేష్, వీరబాబు, కష్ణాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, కష్ణాపురం మాజీ సర్పంచ్ మంటాడ రాఘవులు, గరికపూడి స్వర్ణలత, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - భవానీపురం : డూండి గణేశ్ సేవాసమితి ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లేబర్ కాలనీ సెంటర్ సితార జంక్షన్లో 72 అడుగుల మహా మట్టి గణపతి భారీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని సతీమణి కేశినేని జానకి లక్ష్మీ, టిడిపి ఉత్తరాంధ్ర ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని 72 అడుగుల మట్టి వినాయకుని ప్రతిష్ఠించే ప్రదేశంలో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానకి లక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్న విగ్రహం చక్కటి సందేశాన్ని అందిస్తోందన్నారు. డూండి గణేష్ సేవా సమితి కార్యవర్గ సభ్యులు గడ్డం రవి,దర్శి సుబ్బారావు, ముక్తేశ్వర రావు, పేర్ల రవి, కె.దుర్గా శ్రీనివాస్, వివికే నరసింహారావు, మద్దు శ్రీను, విజయవాడ ఛాంబర్ సభ్యులు, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొండ భద్రతా పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి కొండ భద్రతా చర్యల్లో భాగంగా ఇంజినీరింగ్ నిపుణుల సలహాలు, సూచనల మేరకు పనులు నిర్వహించేందుకు గానూ దేవస్థానం వారు టెండర్ ప్రక్రియను పూర్తి చేసుకొని, అధికారుల అనుమతులు పొందారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు సమక్షంలో సదరు పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఈ రోజు ఆలయ వైదిక సిబ్బందిచే కొండకింద (దుర్గ ఘాట్ ఎదురుగా), ఘాట్ రోడ్డులో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒతో పాటు ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కె.వి.ఎస్.కోటేశ్వరరావు, లింగం రమ, డిఇఇలు, ఇంజినీరింగ్ సిబ్బంది, ఆలయ వైదిక సిబ్బంది, కాంట్రాక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రం జాషువా వర్ధంతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గుర్రం జాషువా 53వ వర్ధంతి జనవిజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ ఆధ్వర్యంలో కొండపల్లిలోని క్రాంతి హై స్కూల్‌లో జరిగింది. యువ రచయిత అనిల్ డ్యానీ, జాషువా సాంస్కృతిక వేదిక సభ్యులు డివి.రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమాజ పురోగమన సంస్కృతి వైతాళికుడు గుర్రం జాషువా అనే అంశంపై సెమినార్ కార్యక్రమం జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పట్ల కామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అనిల్ డ్యానీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్, మాజీ సర్పంచ్ వెనిగళ్ళ అమ్మాజీ జెవివి అధ్యక్షులు ఎస్.నాగరాజు, ఉపాధ్యక్షులు ఎస్‌డి.మస్తాన్ వలి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **చందర్లపాడు :** మహాకవి గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా గుఱ్ఱం జాషువా కళాపీఠం చందర్లపాడు వారిచే చందర్లపాడు కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం గుఱ్ఱం జాషువా కళాపీఠం అధ్యక్షులు దొండపాటి సుధాకర్ మాట్లాడారు.

ముఠా కార్మికులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కార్మికులందరికీ జనసేన పార్టీ అండగా నిలుస్తుందని ఆ పార్టీ సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రాంతంలోని వన్‌టౌన్ వస్త్రలతలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు నిర్వహించారు. ముఠా కార్మికులకు వస్త్రలత సిబ్బందికి జనసేన సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం, ప్రమాదవశాత్తు ఆసుపత్రి పాలైతే రూ.50 వేల పాలసీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వస్త్రలత అధ్యక్షులు జగన్మోహన్, ఉపాధ్యక్షులు సాహితీ శ్రీనివాస్, సెక్రటరీ అనిల్ కమిటీ సభ్యులు మద్ది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం ఇస్తున్న బాడిత శంకర్

పాతనేరస్తుడు అరెస్ట్.. చోరీ సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్తుడు నిరంజన్ అలియస్ చందును పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. విలేకరుల సమావేశంలో వెస్ట్ జోన్ ఎసిపి మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ నాలుగు కేసులకు సంబంధించి అతని వద్ద నుండి సుమారు రూ.12 లక్షలు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వెస్ట్ జోన్ ఎసిపి మురళీకృష్ణ రెడ్డి తెలిపారు. నిందితుడు పాత నేరాల కేసులో జైలుకు వెళ్లి వచ్చి మళ్లీ తాళం వేసి ఉన్న గృహాల్లో చోరీకి పాల్పడుతున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని చెప్పారు. ఇటీవల టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నైనవరంంలో జరిగిన చోరీలో 66 గ్రాములు బంగారం, రూ.1.27 లక్షల నగదు, వెండి వస్తువులు, అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు గ్రాముల బంగారం, నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో 28 గ్రాములు, ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 45 గ్రాములు బంగారు ఆభరణాలు, ఓ కెమెరా పలు సెల్ ఫోన్లు ఇతర వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వెస్ట్ జోన్ ఎసిపి మురళీకృష్ణా రెడ్డి తెలిపారు. పేరు మోసిన పాత నేరస్తుడిని పట్టుకోవడంలో కీలకపాత్ర వహించిన టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ గణేష్, సిబ్బందిని ఆయన అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో టూ టౌన్ సిఐ గణేష్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎసిపి, సిఐ సిఐ
పక్కన స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు

ర్యాగింగ్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక జేఆర్సి- విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో బుధవారం ర్యాగింగ్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి పాల్గొన్నారు. కళాశాలలో జూనియర్ విద్యార్థుల పట్ల సీనియర్ విద్యార్థులు చేసే వికత చేష్టలనే ర్యాగింగ్ అంటారని, విలువైన జీవితాలను ర్యాగింగ్ కి బలికాకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థుల భవిష్యత్తు అర్థాంతరంగా ముగుస్తుందన్నారు. అనంతరం గత నెలలో కృష్ణా యూని వర్సిటీ విడుదల చేసిన డిగ్రీ రెండో, నాలుగవ సెమిస్టర్‌లలో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక మెమొంటోలను బహూకరించారు. ఈ సదస్సులో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాక సుందర్‌రావు, ఎజిపిటి లక్ష్మీనరసింహారావు, కళాశాల ప్రతినిధులు ఆర్.నరసిం హారావు, పి.వెంకటరాజీవ్, కె.నాగ రమేష్, జల్లా తిరుపతిరావు, వి.ఎల్.నారాయణరావు, న్యాయవాదులు పాల్గొన్నారు. గోపినాథ్, మెట్టెల ఆంజనేయులు, దాసరి నాగేశ్వరరావు, దేశింగ్ రాజు, కృష్ణ, విజయకుమారి, మనోహర్, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ శిబిరాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆధార్ కార్డు అప్‌డేట్‌కు ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి బి.జగ్గయ్య అన్నారు. మండలం గౌరవరం గ్రామంలో ఆధార్ కార్డు అప్‌డేట్ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రస్తుత ఆధార్ కార్డులో మార్పులు అవసరమైన వారు సంబంధిత ధ్రువపత్రాలను అందజేయాల్సి ఉంటుంది. రేషన్, పాన్, ఓటు గుర్తింపు, బ్యాంకు ఖాతా పుస్తకాల్లో ఏవైనా రెండింటిని వెంటతీసుకెళ్లాలన్నారు. పుట్టిన తేదీలో మార్పు కోసం పదో తరగతి మార్కుల జాబితా ఉండాలి. పదో తరగతి వరకు చదవని వారు పంచాయతీలు, మున్సిపల్ కార్యాలయాల ద్వారా పొందిన జనన ధ్రువీకరణ పత్రం లేదా పాస్ పోర్టు నకలు అందించాలని కోరారు. డిజిటల్ అసిస్టెంట్ కుక్కల స్వరూప్ మాట్లాడుతూ ఈనెల 23న చిల్లకల్లు గ్రామంలో 65 ఆధార్ అప్ డేట్ చేయడం జరిగిందని, ఈ నెల 25 బూధవాడ, ఈ నెల 26 బండిపాలెం, ఈ నెల 27 పోచంపల్లి గ్రామాలలో ఆధార్ అప్ డేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మంచి నడవడిక అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులు మంచి నడవడికను అలవర్చుకుని ఉన్నత విద్యను పూర్తి చేసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తిరువూరు శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు సూచించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన బిటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో బుధవారం తరగతులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు చెప్పే బోధనతో పాటు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందిపుచ్చుకోవాలని, అప్పుడే ఈ పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదు ర్కోగలుగుతారని చెప్పారు. కరెస్పాండంట్ పోట్రు నాగే శ్వరరావు మాట్లాడుతూ నేటి యువత క్రమశిక్షణతో ఆధునిక అవకాశాలపై దష్టిపెట్టి వాటిని సాధనకోసం కృషిచేయాలని చెప్పారు. విద్యార్థుల జీవిత ఆశయాలను పటిష్టమైన ప్రణాళికతో నెరవేర్చు కోవాలని కోరారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞానాన్ని పటిష్టమైన ప్రణాళికతోనే సంపాదించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల విభాగాధిపతులు కలశాల్లోని బ్రాంచ్‌ల ప్రాముఖ్యతను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కోశాధికారి ముత్యాల కిషోర్ బాబు, సైన్స్ అండ్ హ్యూమా నిటీస్ విభాగాధిపతి విజె.మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

తరగతులు ప్రారంభిస్తున్న దృశ్యం

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీ పురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి.టీచర్స్ కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తుల్లో భాగంగా నేడు (గురువారం) ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు (2 గంటలు) పాటు విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. భవానీపురంలోని టీచర్స్ కాలనీ, అప్నా బజార్ రోడ్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, దర్గా ప్లాట్స్, 450 ఎస్.ఎఫ్.టి కాలనీ బ్లాక్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

పరిసరాల్లో పరిశీలిస్తున్న అధికారులు

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : తెల్లదేవరపల్లి పిహెచ్‌సి పరిధిలోని పుట్రేల మారెమ్మ తల్లి దేవాలయ ఏరియాలలో, కొండపర్వ తెల్లదేవరపల్లి హెచ్‌డబ్ల్యు ఏరియాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా విష జ్వరాల సర్వే, దోమల లార్వా సర్వే, దోమల వల్ల వ్యాపించే వ్యాధులపై డిఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల మేరకు డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడమే కాక ఫాగింగ్ పొగమందును పిచికారి చేయు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక అధికారి పెద్ది బాబు ఎంపీడీవో విజయ్ కుమారి ఎస్ఓఓ వలి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గండ్రాయిలో గ్రామదర్శిని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరరావు మండలంలోని గండ్రాయి గ్రామంలో బుధవారం గ్రామదర్శిని కార్యక్రమమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్, ప్రైమరీ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న స్పోర్ట్స్ డే కార్యక్రమాల్ని వీక్షించారు. పాఠశాలలోనీ విద్యార్థులతో కాసేపు ఆటలాడారు. మధ్యాహ్న భోజనం పథకం చూసి సంతప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, తహశీల్దార్ శేషు, గండ్రాయి గ్రామ స్పెషలాఫీసర్, మండల విద్యా శాఖాధికారి ఎల్ చిట్టిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేలవల్లి రమేష్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

పక్కా ప్రణాళికతో ఫలితం సాధిస్తున్న సిబ్బంది - ఆహారం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : పేద విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ, వారిని అత్యున్నత విద్యావంతులనుగా తీర్చి దిద్దే పనిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయ వ్యవస్థ ముందున్నదని చెప్పాలి. రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో స్థాపించిన ఈ పాఠశాలలో చేరి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ఉపాధ్యాయుల సహకారంతో ఊహించని రీతిలో ఫలితాలు సాధించి రెడ్డిగూడెం మండలానికి మంచి పేరు, ప్రతిష్ట తీసుకురావడం జరుగుతుంది. 2023-2024 విద్యాసంవత్సరంలో పదోతరగతి ఫలితాల్లో ౹99% ఉత్తీర్ణతలి సాధించడం గమనార్హం. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరంలో ఇదే పాఠశాల నుంచి ఏకంగా నాలుగు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడం చూస్తే ఇక్కడ సిబ్బంది ఎంతగా విద్యార్థులను చైతన్య వంతులనుగా చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత

ఈ పాఠశాల - కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పట్ల, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడుతూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విద్య వైపే వారి దష్టిని మరల్చి ప్రశాంతంగా తమ చదువులు కొనసాగించేందుకు ప్రిన్సిపాల్ తబిత ప్రత్యేక శ్రద్ధ చూపడం శుభపరిణామంగా చెప్పవచ్చు.

ముప్పూటలా రుచికరమైన ఆహారం

ప్రభుత్వం కేటాయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మూడు పూటలా రుచికరమైన ఆహారం అందించడమే కాకుండా వారానికి రెండుసార్లు చికెన్, వారానికి ఆరు సార్లు గుడ్డు అందించడం ద్వారా విద్యార్థులకు మంచి పోషకాహారం అందించినట్లౌతుంది.

క్రమశిక్షణలో రాజీలేదు

విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో రాజీపడే పరిస్థితి లేదని ప్రిన్సిపాల్ తబిత తెలిపారు. ఎదిగే వయస్సు ఉన్న విద్యార్థులకు విద్యతో పాటు మంచి క్రమశిక్షణ అవసరం కనుక తమ గురుకులంలో ఉన్న విద్యార్థులకు తమ వంతుగా తగిన విధంగా క్రమశిక్షణతో ఉండే విధంగా చూస్తున్నామని తెలిపారు. కనుక తల్లిదండ్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు అందరూ కలిసి కట్టుగా మన మండలాన్ని విద్యాకేంద్రంగా చేద్దాం అని ప్రిన్సిపాల్ తబిత కోరుతున్నారు.

రక్తదానం చేస్తున్న శ్రీవిశ్వశాంతి ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూ షన్స్ సిబ్బంది

రక్తదానం చేయడం అభినందనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రక్తదానం చేసి మరొకరి ప్రాణాలు కాపాడిన వారమవుతామని శ్రీవిశ్వశాంతి ఎడ్యుకేష నల్ ఇనిస్టిట్యూషన్స్ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ మాదల సూర్యశేఖర్ అన్నారు. ఉయ్యూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీవిశ్వశాంతి ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సూర్యశేఖర్ ప్రారంభించగా 70మంది శ్రీవిశ్వశాంతి ఉద్యోగులు, సిబ్బంది రక్తదానం చేశారు. క్లబ్ అధ్యక్షుడు చొప్పరుపు సుబ్రమణ్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్ది, ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ఎంతోకాలంగా తోడ్పడుతున్న శ్రీవిశ్వశాంతి యాజమాన్యం, ఉద్యోగులు, సిబ్బంది కొందరి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. క్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్, కే సీపీ డీజీఎం సంపత్ కుమార్, క్లబ్ సెక్రటరీ అమీర్ మీర్జా, సభ్యులు ప్రసాదరెడ్డి, బిట్ర రామ్మోహనరావు, పులి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సేవలందించారు.

విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్టణం పరాసు పేటలో నివాసం ఉంటున్న ఓలేటి బ్యూలా రాణి అనే విద్యార్థి కి బెరకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ రూ 40 వేలు ఆర్థిక సహాయం అందించారు. గతం లో కూడా ఈ విద్యార్థి కి ఇంటర్ పస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ చదువు నిమిత్తం సహాయం చెయ్యగా మంచి మార్కులు తెచ్చుకుని ఇప్పుడు ఎంసెట్ లో భీమవరం విష్ణు జి ఆర్ పి ఆఫ్ ఇన్ఫన్స్ లో ర్యాంక్ తెచ్చుకోవడంతో చదువు నిమిత్తం హాస్టల్ ఫీజు కొరకు సాయం అందించారు.

విద్యార్థి మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు

ప్రజాశక్తి-కంకిపాడు : కానూరు ప్రైవేట్ ఎన్నారై జూనియర్ కళాశాలలో సోమవారం మధ్యాహ్నం సాయిబాబు అనే విద్యార్థి ఉరివేసుకుని మృతిచెందడం బాధాకరమని, బాధ్యులను వెంటనే విధుల నుంచి తొలగించాలని కృష్ణాజిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ఈ.ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. విద్యార్థి మృతదేహాన్ని సందర్శించి అనంతరం మాట్లాడారు. విద్యార్థి మృతి చెందాడం వెనుక వున్నా కారణాలను దర్యాప్తువేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని, కుటుంబానికి ఆర్థిక పరిహారం 10 లక్షల రూపాయలు చెల్లించాలన్నారు. కృష్ణాజిల్లా ఆర్ఐఓ రవికుమార్ ఇంటర్మీడియట్ కాలేజీలని పరిశీలించు కోకుండా తన పరిధిలో ఉన్న కానూరు ఎన్నారై కాలేజీలో విద్యార్థి చనిపోతే తనకు సమాచారం అందలేదని నిర్లక్ష్య సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్ఐఓ ప్రైవేటు యాజమాన్యాలకు తొత్తులుగా మారి వారికి మద్దతుగా మాట్లాడుతున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

శిథిలావస్థలో బ్రెయిలీ బ్రిడ్జి వంతెన

పాడైన వంతెనను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు శీలం నారాయణ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కాజ గ్రామంలో గల అయినంపూడి డ్రెయిన్ పై గల బ్రెయిలీ బ్రిడ్జి వంతెన శిథిలావస్థకు చేరింది. కొన్ని సంవత్సరములుగా పాలకులు, పట్టించుకోకపోవడం వల్ల బ్రిడ్జిపై గల షీట్లు ఊడి పోయి ప్రమాదకరంగా ఉన్నాయని సిపిఎం నాయకులు అన్నారు. మొవ్వ నుండి మచిలీపట్నం వెళ్లడానికి ఇదే రహదారి కావడం వల్ల ఈ చుట్టుపక్కల గ్రామస్తులు, వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈ రహదారిలో వెళ్లే బస్సు, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాల వారు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని డ్రైవింగ్ చేస్తున్నారు. ఇటీవల మొవ్వ మండల పరిషత్ సమావేశం మీటింగ్ లో స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ కాజ వంతెనకు నిధులు మంజూరు చేశామని, త్వరితగతిన పనులు చేపడతామని చెప్పారు. అప్పటివరకు బ్రెయిలీ బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టి ఎటువంటి ప్రాణ హాని జరగకుండా చూడాలని సిపిఎం నాయకులు శీలం నారాయణ, కొడాలి కరుణాకర్ రావు, గ్రామస్తులు కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి సాయం అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీ పట్నం మండలం పోతేపల్లి పంచాయతీ పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో ఇటీవల క్యాన్సర్ బారినపడి మత్యువాత పడిన కొట్టి వీర రాఘవయ్య కుటుంబాన్ని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పరామర్శించారు. అనంతరం పోతేపల్లి జన సైనికుల సహకారంతో పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జిల్లా కార్యదర్శి జన్ను నాగరాజు, పోతేపల్లి జనసైనికులు బండి శివ, తోట రాజేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి- కోడూరు : విద్యార్థులకు చదువుతో పాటు అన్ని అంశాలపై విజ్ఞానం కలిగి ఉండాలని స్వతంత్రపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్లస్ హెచ్ఎం ఆలా వెంకటరమణ అన్నారు. జాతీయ విద్యా విధానం ఎన్ఈపి (నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ) 2020 సంవత్సరం నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా విద్యాశాఖ 'శిక్షా సప్తాహ్' పేరుతో ఈనెల 22 నుంచి 28 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముడవరోజు బుధవారం జాతీయ క్రీడాకారులు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కు సహకరించు వ్యక్తులను పాఠశాలకు ఆహ్వానించి వారి ప్రోత్సాహంతో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ ద్వారా శారీరక మానసిక అభివద్ధి చెంది ఆల్‌రౌండ్ డెవలప్మెంట్ పొందవచ్చునని అందరూ ఫిట్నెస్తో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, ఉల్లి శేషగిరిరావు, పూతబోయిన కరుణ కుమార్, పిల్లి మల్లికార్జునరావు, ఆవుల బసవయ్య,పూత బోయిన శ్రీనివాసరావు,బడుగు నాగబాబు పాల్గొన్నారు.

ఉల్లి ధరతో ఆందోళన

ప్రజాశక్తి - గన్నవరం : ఉల్లి చేస్తోంది లొల్లి.. గత 20 రోజులుగా ఎవరిని కదిపినా వినిపిస్తున్న మాట ఇది. ఉల్లిపాయలు పాతవి పెద్ద సైజు కిలో రూ. 70 నుంచి రూ. 75 వరకు ఉంది. కొత్తవి మధ్య సైజు కిలో రూ. 50. చిన్న కిలో రూ. 35 ధర పలుకుతోంది. చిల్లర దుకాణాల్లో మరోపది రూపాయలు అదనంగా ధర ఉండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కోయకుండానే కన్నీరు వస్తుందని మహిళ లు అంటున్నారు. వంటకాల్లో ఉల్లిపాయలు వేయడానికి ఆలోచిస్తున్నారు. ఉల్లి వేయకుంటే రుచి ఉండ దని తెలిసినా కొనలేనమిఅవి లేకుండానే కూరలు చేసుకుంటున్నామని మహిళలు చెప్పారు. గన్నవరం మార్కెట్లో హెూల్సెల్ దుకాణం ఒకటి ఉంది. చిల్లర దుకాణాలు 26 ఉన్నాయి. 26 గ్రామాల నుంచి చిల్లర దుకాణాలు వ్యాపారులు గన్నవరం వచ్చి ఉల్లి తీసుకెళ్తారు.



రేట్లు బాగా పెరగడంతో వాటిని తీసుకెళ్ల డానికి ఆలోచిస్తున్నారు. రోజుకు 50 కిలోలు ఉల్లిపాయలు తీసుకెళ్లే చిల్లర వ్యాపారులు పట్టుమని ఐదు కేజీలు తీసుకెళ్లడం లేదని చెప్పారు. కిలో రూ. 50 ధర చెబితే జనాలు కొనడానికి ముందుకు రావడం లేదంటున్నారు. గన్నవరం మండలం లో 28 గ్రామాల్లో రోజుకు వంద బస్తాల ఉల్లిపాయలు అమ్ముడు పోయేవి. రేట్లు పెరిగిన తర్వాత రోజు కు 20 బస్తాలు వెళ్లడం లేదు. సామాన్యులు ఎవ్వరూ వాటిని కొనుగోలు చేయడం లేదు. ఆర్థికంగా ఉన్న వారు నెలకు ఆరు కిలోలు వాడితే ఈరేట్లలో రెండుకిలోలు తీసుకెళ్లడం లేదని వ్యాపారి శ్రీనివాసరావు తెలిపారు. హెూల్సెల్ దుకాణంలోనూ ఉల్లి వ్యాపారం తగ్గిందం టున్నారు. ప్రభుత్వం ఉల్లిని దిగుమతి చేసుకుని రైతుబజార్ల ద్వారా జనాలకు తక్కువ ధరలకు ఇప్పించాలని కోరుతున్నారు.

ప్రభుత్వం ఉల్లిని సరఫరా చేయాలి.. చినబాబు,

కిలో ఉల్లిపాయల రేటు పేదలను ఇబ్బంది పెడుతుంది. సామాన్యులు కొనాలంటే కష్టం. కిలో రూ. 10 నుంచి రూ. 30 లోపు ధరలకు అందరూ కొంటారు. కానీ రూ. 50 నుం చి రూ. 70 అంటే పేదలు ఏవిధంగా కొనాలి. ఈపరిస్థితుల్లో ఉల్లి రేట్లు పెరగడం వల్ల కూరల్లో వేయడం లేదు.

అధికారులు దాడులు చేయాలి..రవీంద్ర,

ప్రభుత్వం ఉల్లి సరఫరాకు చర్యలు తీసుకోవాలి, రైతు బజార్ల ద్వారా కిలో రూ. 30కి వచ్చేలా చూడాలి. ఆ విధమైన చర్యలు తీసుకోవడం లేదు. మార్కెట్లో పాతవి రూ. 70, కొత్తవి చిన్నవి రూ. 50 అమ్ముతుంటే వినియోగదారులు, పరేషాన్ కు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు బ్లాక్ మార్కెట్ పై దాడులు చేయాలని కోరుతున్నాం.

ఎంపిడిఓ ఆత్మహత్యకు బాధ్యులైన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నర్సాపురం ఎంపీడీవో ఎంపీడీవో వెంకటరమణ ఆత్మహత్యకు బాధ్యులైన వారందరినీ శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు పి. రాము ,కార్యదర్శి తోట వరప్రసాద్ డిమాండ్ చేశారు. వెంకటరమణ మృతికి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా శాఖ విచారం వ్యక్తం చేస్తుందన్నారు. ఆయన ఆత్మహత్యకు బాధ్యులైన వారందరినీ శిక్షించాలని, మరే ఇతర ఉద్యోగస్తులకు ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాలని కోరారు. వెంకటరమణ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున ప్రగాఢ సానుభూతి తెలియపరు స్తున్నామన్నారు. సంతాపం తెలిపిన వారిలో కోశాధికారి సురేష్ నాయక్ మరియు కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

జాతీయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : డిసెంబర్, 3వ తేదీన అంతర్జా తీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, భారత ప్రభుత్వం వారు విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, సమాజంలో వారి ఏకీకరణను ప్రోత్సహించే లక్ష్యంతో వికలాంగుల సాధికారత కోసం జాతీయ అవార్డులు-2024 లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయో వద్దుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు తెలిపారు. అవార్డులకు సంబంధించిన పూర్తి వివరాలు, విధి విధానాలు www.depwd.gov.in , www.awards. gov.in అను వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన విభిన్న ప్రతిభావంతులు, విభిన్న ప్రతిభావంతులు కొరకు పనిచేయుచున్న వ్యక్తులు, సంస్థలు వారు జాతీయ అవార్డులు- 2024 కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మోటార్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు., ఇతర ఎమ్మెల్యేలు

రైతులకు మోటార్లు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ ఆయకట్టు నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గ పరిధిలోని రైతులకు నీటి మోటార్లను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి విజయవాడ రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ళ రాము, మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పెడన ఎమ్మెల్యే కాగిత కష్ణ ప్రసాద్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, రాజం ఎమ్మెల్యే కోండ్రం మురళీమోహన్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ ,నియోజకవర్గ పరిధిలోని ఎండిఏ కూటమి నాయకులు హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు 50 మోటార్లను ఇచ్చి మాట నిలబెట్టుకున్నామన్నారు. ఆరుగాలం శ్రమించి కష్టపడే రైతన్నలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడతానన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, కాకాని వెంకటరత్నం గారి అడుగుజాడల్లో నడిచి నియోజకవర్గాన్ని అభివద్ధి దిశగా నడిపిస్తానని చెప్పారు.

శాకంబరి ఉత్సవాలు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక పుల్లలపాడు వంతెన వద్ద గల శ్రీబాల గణపతి స్వామి వారి దేవస్థానంలో శాకంబరీ దేవి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి వారికి వేద పండితులు పంచ హారతులిచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో దేవస్థానం కమిటీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాధవి లత

విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం, చంద్రగూడెం గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల్లో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం గురించి బుధవారం జిల్లా వనరుల కేంద్రం విజయవాడ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం డిడి ఎ.మాధవి లత మాట్లాడుతూ చిరు పొట్ట దశకు ముందే కేలీలను ఏరివేయటం, కలుపు లేకుండా చూసుకోవడం ద్వారా విత్తన స్వచ్ఛత కాపాడుకోవచ్చని అన్నారు. రసాయన ఎరువులను మోతాదుకు మించి వాడటం వల్ల భూసారం దెబ్బతిని వాతావరణం కాలుష్యం అవుతుందన్నారు. అవసరం మేరకే ఎరువులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి మోనిషా, ఏడిఏ శ్రీనివాసరావు, ఎంఎఒ కె.సంధ్యారాణి, విఎఎ టి.శ్రావ్య, ఏవో టెక్నికల్ వాసుదేవ నాయక్, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుహాసిని

నాగులూరులో డిఎంహెచ్ఒ పర్యటన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : నాగులూరులో జిల్లా 'వైద్య ఆరోగ్య శాఖాధికారి 'డాక్టర్ ఎం.సుహాసిని పర్యటించారు. సీజనల్ వ్యాధుల పర్యవేక్షణలో భాగంగా కొన్ని ఇళ్లను సందర్శించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఫ్రిడ్జలలో నీరు ఎప్పటికప్పుడు తొలగించాలలన్నారు. ప్రజలు వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులైన 'మలేరియా, డెంగీ, చికెన్ గునియా, బోధకాలు, మెదడు వాపు దోమల ద్వారా వ్యాపిస్తుందని, కలుషిత నీరు, ఆహార పదార్థాల ద్వారా అతిసారా టైఫాయిడ్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఇంటింటికీ తిరిగి లార్వాను తొలగించారు. ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే, దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు, ఆరోగ్య విద్య గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందేశ్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వలిగారు, ఎండిఒ ఆశ్విరాధం, ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు, సూపర్ వైజర్స్, హెల్త్ అసిస్టెంట్‌లు, ల్యాబ్ టెక్నీషియన్, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్‌ఎం, ఆరోగ్యకార్యకర్త, ఆశలు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారులకు పలు సూచనలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు త్వరితగతిన నిర్వహించేందుకు నియమించిన మండల స్థాయి అధికారులకు మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య పలు సూచనలు చేశారు. బుధవారం స్థానిక కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అధిక వర్షాలకు గ్రామాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో డయేరియా ప్రబలకుండా గ్రామపంచాయతీలు పరిశుభ్రమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలు పరిశుభ్రమైన ఆహారం తీసుకోమని ప్రచారం చేయించాలని చెప్పారు. అంగన్వాడీ సెంటర్లు, స్కూల్స్ విజిట్ చేయాలని తెలిపారు. ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను కూడా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామం స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణచైతన్య

దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి - కంచికచర్ల : అధిక వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను డాక్టర్. కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం, గరికపాడు శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శన చేశారు. బుధవారం మండలంలోని కంచికచర్ల, బత్తిన పాడు, పరిటాలలో మొక్కజొన్న, పెసర, వరి నారుమళ్ళు, నేరుగా విత్తిన వరి పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ మొక్కజొన్నలో అధిక తేమకు పల్లపు ప్రదేశంలో మొక్కలు ఎర్రబడ్డాయన్నారు. ఇటువంటి పొలాల్లో ఎకరానికి 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాషియం వేసుకోవాలని, సూక్ష్మ పోషకాలు కలిగిన ఫార్ములా 4, ఫార్ములా 6 మల్టీకే, పొటాషియం నైట్రేట్ వంటివి పిచికారి చేసుకోవాలని సూచించారు. పెసర పంట పూత దశలో ఉన్నందున వర్షాలు తగ్గిన వెంటనే మారుక మచ్చల పురుగుకు క్లోరిపైరీఫాస్ 2.5 ఎం. ఎల్ లేదా నోవాల్యురాన్ 1 ఎం. ఎల్ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలన్నారు. వరి నారుమళ్లలో ఐదు సెంట్ల నారుమడికి గానూ కిలో యూరియా, కిలో పోటాష్ కలిపి చల్లాలన్నారు. వర్షపు నీటిలో మునిగిన నారుమళ్ళకు, నేరుగా విత్తిన ప్రాంతంలో వర్షాలు తగ్గిన వెంటనే ప్రోపికొనజోల్ 1 ఎం. ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని డాక్టర్ కష్ణంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ ఐ.కె.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎస్.విజయ్ కుమార్, గ్రామీణ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులు చిన్నతనం నుండే పొదుపు లక్షణాలను అలవర్చుకుని, ఆర్థిక క్రమశిక్షణను పాటించాలని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా గానుగపాడు బ్రాంచ్ మేనేజర్ జీడీ.నాగేంద్ర బాబు నాయక్ సూచించారు. మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పొదుపు ఆవశ్యకతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి డబ్బు విలువను గుర్తించి పొదుపుగా వాడుకుంటే భవిష్యత్‌లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రాదన్నారు. ప్రతి ఒక్కరూ స్థానిక బ్యాంకులో పొదుపు ఖాతాలను ప్రారంభించి, డబ్బులు దాచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జి.డి.నాగేంద్రబాబు నాయక్

విద్యాసామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం దళితవాడ, నక్కలగూడెంలో గల ఎంపిపి స్కూలు విద్యార్థుల కు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర రజక హక్కుల జనసేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.టి.రాజేంద్ర ప్రసాద్ ద్వారా నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, షార్పనర్స్, ఎరైజర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి పి.రమేష్, తెలుగు రిటైర్డ్ అధ్యాపకులు ముంగా జయరాజు మాట్లాడారు. ప్రధానో పాధ్యాయు రాలు శ్రీదేవి, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, కార్యదర్శి అన్నామణి, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి కంచికచర్ల : గొట్టుముక్కల గ్రామంలో ఆరు రోజులుగా పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు మమ్మురంగా జరుగుతున్నాయి. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడం పై సర్పంచ్ తుల్లి మల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, పంచాయతీ కార్యదర్శి వనిత పర్యవేక్షణలో జెసిబి సహాయంతో, ప్రతి వార్డులలో పారిశుద్ధ్య కార్మికులతో వర్షపు నీరు ప్రవహించడానికి వీలుగా రహదారులకు ఇరువైపులా కాలవలు పూడిక తీయించారు. కాలవలో మురుగును, పిచ్చి మొక్కలను తొలగించి, నీరు ప్రవహించడానికి వీలుగా కాలవలు పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. బాగా మురుగు ఉన్నచోట జెసిబి సహాయంతో మురుగును తీసివేసి, పిచ్చి మొక్కలను తొలగించి, ట్రాక్టర్ సహాయంతో ట్రక్కులో వేసి బయటకు తరలించారు. దోమల నివారణకు వీధుల వెంట సున్నం, బ్లీచింగ్ చల్లించారు.

ఆటల పోటీలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'శిక్షా సప్తాహ్' కార్యక్రమంలో భాగంగా మూడో రోజు మండలంలోని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య, ఎంపిడిఒ శ్రీ సాయి హర్ష, తహశీల్దార్ అమ్మాజి, మండల విద్యాశాఖాధికారి రవీందర్, ప్రధానోపాధ్యాయులు జలజ, రమణ, బాబు ప్రసాద్, సూపర్ వైజర్ ఉషారాణి, గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినూత్న కార్యక్రమాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో చేపట్టిన శిక్షా బిసప్తాహ్ కార్యక్రమంలో భాగంగా గణిత నైపుణ్యాలలో భాగంగా గణిత నైపుణ్యాలు విద్యార్థులు సులభంగా నేర్చుకోనుటకు అంకెలు, సంఖ్యలు, ఎక్కాలు, పూసలు చిత్రాన్ని వినూత్నమైన రీతిలో అంకెల గొడుగు పై రంగు రంగుల బెలూన్ లపై అంకెలు వేసిన గొడుగు విద్యార్థులు ను ఆకర్షించింది. ప్రధానో పాధ్యాయిని కసుకుర్తి మంగతాయమ్మ, ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆషాఢం సారె

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా సమరత సేవ ఫౌండేషన్ మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆషాడ సారె సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో అయోధ్య మండల కన్వీనర్, కల్లూరి శ్రీవాణి, జిల్లా కన్వీనర్ మార్కొం దేశ్వర రావు, మహిళా సహా కన్వీనర్ లక్ష్మి శ్రీ ధర్మ ప్రచారక్ జై శంకర్, హనుమంత్‌రావు సహా కన్వీనర్, శ్రీనివాస్ ధర్మ ప్రచారక్, ధన మూర్తి నందిగామ సబ్ డివిజన్, గోసంరక్ష ప్రముఖ్ వందేమాతరం అశోక్ 42 గ్రామాల మహిళలు, ప్రముఖులు వచ్చారు. ఇఒ రమేష్ నాయుడు ఎఇఒ అర్చకులు, ఆలయ ఇన్‌స్పెక్టర్‌లు కృష్ణ, నర్సయ్య ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రెసిడెన్షియల్ ట్రైబల్ వెల్ఫేర్ (బాలికల హాస్టల్)లో బాల్య వివాహాల నిరోధక చట్టం 2006పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చట్టం ప్రకారం వివాహ వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలకు పైన, అబ్బాయిలకు 21కు పైన ఉండాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై పిల్లల తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తల్లిదండ్రులు వివరించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరగబోతుంటే టోల్ ఫ్రీ నెంబర్ 112, 100కి కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఐసిడిఎస్ మేనేజర్, ఎమ్‌డిఒ హాజరయ్యారు. **కంచికచర్ల :** బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని హౌసింగ్ పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ రజిని, కంచికచర్ల ఎంపిడిఓ అత్తోట దీప్తి తెలిపారు. బుధవారం కంచికచర్ల మండలం గొట్టుముక్కల జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికలకు మహిళలు బాలల చట్టాలపై, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించి, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు అరికట్టేందుకు సహకరించాలని కోరారు. అనంతరం హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం అమలు తీరుతెన్నులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోంచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గొట్టుముక్కల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంఇఒ బాలాజీ, ఇఒపిఆర్‌అండ్‌ఆర్ డి.శ్రీనివాసరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి వనిత, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** స్థానిక కెవిఆర్ జెడ్ హెచ్‌ఎస్ స్కూల్‌లో ఏడు, పది తరగతుల విద్యార్థులకు బాల్య వివాహాల గురించి అవగాహన సదస్సు కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.ఉషారాణి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే నష్టాలు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య ఎంఆర్ఒ అమ్మాజీ ఎండిఒ సాయి శ్రీ హర్ష ఎంఇఒ రవీంద్ర హైస్కూల్ ప్రిన్సిపల్ జలజ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **మైలవరం :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మైలవరంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో బుధవారం బాల్య వివాహాల గురించి కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఒ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే 1098కి సమాచారం ఇవ్వాలన్నారు. సెక్టార్ సూపర్వైజర్ గౌసియా బేగం, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఈవోపీఆర్డి పద్మావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఏ శ్రీలక్ష్మి, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. **తిరువూరు :** జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం బాల్యావివాహాల నిషేధం, బేటీ బచావో, బేటి పడావో, లైంగిక వేధింపుల చట్టాలతో పాటు, గుడ్ టచే, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి, డ్వామా పిడి సునీత మాట్లాడారు. ఎంపిడిఒ నాగేశ్వరరావు, తహశీల్దార్ జె.సి.ప్రకాష్ బాబు, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, ఎన్ఆర్ ఇజిఎస్ ఎపిఒ మున్నీ, సిడిపిఒ జి.సత్యవతి, అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

మోపిదేవిలో మాట్లాడుతున్న ఉద్యనశాఖాధికారులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణాజిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులు మంచి ఆదాయం పొందవచ్చునని ఉండవల్లి ఆగ్రోస్ కంపెనీ డీజీఎం బి హరికష్ణ తెలిపారు. బుధ వారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లా డుతూ కృష్ణాజిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తరింప చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అవనిగడ్డ, చల్లపల్లి, ఘంటసాల మండలాలను వాహన్ కాఫీ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఉండ వల్లి ఆగ్రోస్ వారికి కేటాయించడం జరిగిందన్నారు. దీనితో ఉండవల్లి ఆగ్రోస్ వారు పై మూడు మండలాల రైతులకు మొక్కల సరఫరా చేయడం పంటను కొనుగోలు చేస్తారని చెప్పారు. ఒక హెక్టార్కు 143 మొక్కలు వేయాలని వాటికి రూ ఇరవై తొమ్మిది వేలు ఖర్చవుతుంది అన్నారు ముందుగా మొక్కలను నగదు చెల్లించే అవసరం లేకుండా ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ మూడు మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యానవన శాఖ వారితో కలసి గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అశ్వరావుపాలెం, మోదుమూడి ,దక్షిణ చిరువోలు లంక గ్రామాల రైతులు ముందుగా పంట వేశారని తెలిపారు. అందువల్ల మిగతా రైతులు కూడా ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలాని హరికష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభు త్వం అనేక సబ్సిడీలు ఇస్తుందని రైతులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి ఎన్ రమేష్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉత్తర చిరువోలు లంక గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ కులు రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు : సర్పంచ్

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, డ్రెయిన్లను సర్పంచ్ శీలం రంగారావు అధికారులతో పరిశీలించారు. గ్రామ ప్రజలు ఇబ్బందులు గమనించి తక్షణ మరమ్మతులు చేయించారు. బురద మయంగా మారిన రోడ్లకు మరమ్మత్తులు చేసి నూతన రహదారులు వేయిస్తున్నారు. వరద నీరు వ్యర్థ పదార్థాలతో పూడుకు డ్రైయిన్లు పూడిక తీయించారు. గ్రామ ప్రజలు ఇబ్బందులు దష్టిలో పెట్టుకొని పనుల్లో ఏటు వంటి జాప్యం లేకుండా వేగవంతంగా జరుగుతున్నాయిని సర్పంచ్ శీలం రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్ పాల్గొన్నారు.

నిధుల కేటాయింపుపట్ల హర్షం

ప్రజాశక్తి-కంకిపాడు : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అత్యధి .కంగా నిధులు కేటాయించంపట్ల కంకి పాడు టిడిపి నాయ కులు యలమంచిలి కిషోర్ బాబు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన గత యాభై రోజుల్లో ఎన్నో సార్లు హస్తిన పర్యటనకు వెళ్లి రాజధాని అమరావతి మొదలు ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజక్టు వరకు పెద్ద మొత్తంలో కేంద్రం నిధుల కేటాయించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారని కొనియాడారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని పెద్దప్రోలులో గొర్రుకోడు డ్రైనేజీ అభివృద్ధి పనులు అధికారులు చేపట్టారు. బుధవారం గొర్రుకోడు డ్రైనేజీలో దట్టంగా అలుముకున్న గుర్రపు డెక్కను తొలగించేందుకు ముందుగా స్ప్రేయింగ్ పనులు చేపట్టారు. అవనిగడ్డ సబ్ డివిజన్ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులతో ఈ పనులు చేపట్టారు. గొర్రుకోడును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని డీఈఈ వెంకటేశ్వ రరావు తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కషితో విడుదలైన నిధులతో సబ్ డివిజన్ పరిధిలో డ్రైనేజీల సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని నంగే గడ్డ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కోసూరి సీతారామయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 101 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బుధవారం సీతారామయ్య గృహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నాగాయలంక రామారావు సాయి దుర్గ కంటి వైద్యశాల ఆస్పటల్ ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 101 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 27 మందికి ఉచితంగా ఆపరేషన్ చేసేందుకు తరలించారు. మరో 74 మందికి ఉచితంగా మందులు అందజేశారు.

కొండాలమ్మను దర్శించుకున్న వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం కొండాలమ్మ వారి దేవస్థానంలో ఆషాడమాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. వేడుకల్లో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అమ్మవారికి శాస్త్రోక్తంగా ఆషాడ సారెను సమర్పిం చారు. ముందుగా ఎమ్మెల్యే రాముకు మేళతాళాలతో దేవదాయ శాఖ అధికారులు గౌరవ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ఎంఎల్ఎ రాము సారెను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే రాము, టిడిపి నేతలకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి ఆశీర్వదించగా దేవదాయ శాఖ అధికారులు ఆలయ సాంప్రదాయ ప్రకారం ఎమ్మెల్యే రాము ఇతర నేతలను సత్కరించి అమ్మవారి ఫోటో, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కానూరి సురేష్ బాబు, గుడివాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, వల్లభనేని వెంకట్రావు, ఈడే మోహన్, ఈడే సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడండి

ప్రజాశక్తి-ఉయ్యూరు : వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు చిన్న వయస్సునుంచి మొక్కలు నాటి సంరక్షించడం అలవాటు చేసుకుని ఆదర్శప్రాయు లుగా నిలవాలని ఇన్నర్వీల్ ఐక్లబ్ అ ధ్యక్ష కార్యదర్శులు నర్రాసుధారాణి, అన్నేరాణి అన్నారు. పర్యావరణ రక్షణలో భాగంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలసి బుధవారం మొక్కలునాటారు. ఈసందర్భంగా మాట్లాడు పచ్చని చెట్లను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల ప చ్ఛదనం కోల్పోయి వాతావరణ సమతుల్యతకు ముప్పువాటిల్లుతుందన్నారు. విద్యార్థిద శనుంచి మొక్కలు నాటి సంరక్షించడం అలవాటుచేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వ ల్ల సంభవించే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. క్లబ్ సేవాకార్యక్రమాల్లో భాగంగా పాఠశాలల ఆవరణ, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం ఉద్యమంలా చేపట్టే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని క్లబ్ సభ్యురాలు ఎల్. సూర్యకుమారి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, డైట్ కళా శాల అధ్యాపకుడు పీటీజీ శ్రీనివాసచార్యులు, ఉపాధ్యాయులు రమణ, ఉమామ హేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** పర్యావరణ పరిరక్షణ కోసం చల్లపల్లిలో 27 వేల మొక్కలు నాటినట్లు స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ తెలిపారు. బుధవారం చల్లపల్లిలో జాతీయ రహదారి-216కి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్వచ్ఛ సుందర చల్లపల్లి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీ.ఆర్.కే ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా 2015 జూన్ నుంచి చల్లపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ వర్షాకాలం కూడా మరోసారి విస్తత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ టీ.పద్మావతి, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి ఉయ్యూరు : జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రా ము అన్నారు. ఉయ్యూరు 20వ వార్డులో జనసేన కార్యకర్త ఇటీవల బైకు ప్రమాదాని గురై గాయపడగా జనసేన పార్టీ తరపున ప్రమాద బీమా రూ.31,500 చెక్కు రాము, టీడీపీ నాయకులు గుర్నాధరావు, చిరంజీవి బుధవారం అందజేశారు. జనసేన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటుందన్నారు. ఉయ్యూరు పట్టణ జనసేన నాయకులు ఓంకార్, శివప్రసాద్, వినయ్, మూర్తి, వెంకటే శ్, మహాలక్ష్మి, వెంకటరమణ, పూజిత, శేషమణి తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం మంజూరు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు మండలంలోని పాము లంక గ్రామానికి చెందిన దళిత కూలీలు విద్యుత్ షాక్ తో మరణించిన వారికి పది లక్షల ఎక్స్గ్రేషియా మంజూరైనట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. పాముల లంక గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు పాముల విజయమ్మ, పాముల చిరంజీవి గత సంవత్సరం అక్టోబర్ నెలలో పొలానికి ఎరువులు వేసే నిమిత్తం వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై మరణించారు. దీనిపై జంపాన శ్రీనివాసగౌడ్ ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేసియా ఇవ్వాలని నివేదిక పంపించారు. దీనిపై స్పందించిన అధికారులు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

వెంకట రమణయ్యకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : గ్రంథాలయ పితామహుడు కీర్తిశేషులు అయ్యంకి వెంకట రమణయ్య 135వ జయం తిని అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిం చారు. బుధవారం గ్రంధాలయంలో నిర్వహిం చిన కార్యక్రమంలో వెంకటరమణయ్య చిత్రపటానికి గ్రంథా లయ అధికారి జే ప్రభుదాస్ పూలదండలు వేసి నివాళులర్పించారు. పాఠకులు, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

తూటుకాడ తొలగింపు పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో జరుగుతున్న డ్రైనేజీ మరమ్మత్తు పనులను రైతులు దగ్గరుండి నిర్వహించుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. మండలంలోని వడ్లమన్నాడు డ్రెయిన్ లో జరుగుతున్న తూడు, కాడ తొలగింపు పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇరిగేషన్ కాల్వలు, డ్రైనేజీ కాలువల్లో జరుగుతున్న అభివద్ధి పనులను ఎక్కడికక్కడ రైతులు దగ్గరుండి పర్యవేక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు గ్రామ టిడిపి నాయకులు, రైతు సంఘాల పెద్దలు, గుడ్లవల్లేరు మండల టిడిపి- జనసేన- బిజెపి పార్టీల నేతలు, కార్యకర్తలు,పలువురు రైతులు, పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ గణపతి హోమం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో సంకటహర చతుర్దశి వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు పూజా కార్యక్ర మాలు ముగిసిన అనంతరం హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానంలో సంకటహర చవితి రోజున శ్రీలక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల నిర్వహణ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కుందేరు గ్రామంలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపడుతున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలియచేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సైడ్ డ్రైన్ లలో పూడికలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామని, దోమల మందు అబెట్ ద్రావణాన్ని సైడ్ కాలువలలో, డ్రెయిన్ లలో పిచికారి చేయిస్తున్నామని తెలియజేసారు. సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకొనే జాగ్రత్తల పట్ల ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశు భ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాచమల్ల శ్యామ్ ప్రసాద్ ,ఎఎన్ఎం బేబీ, ఆశా శారద పాల్గొన్నారు.

పూడికతీత పనులు

ప్రజాశక్తి-గన్నవరం : వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కేసరపల్లి పంచాయతీ పరిధిలోని వెంకట నరసింహ పురం, బీసీ కాలనీ ఏరియాలో డ్రైనేజీల్లో పూడికతీత పనులు చేపట్టినట్లు సర్పంచ్ లక్ష్మీ మౌనిక, కార్యదర్శి మల్లి మౌనిక తెలిపారు. బుధవారం పనులను వారు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మురుగునీరు నిలవ కుండా కాలువల్లో మట్టి తీయిస్తున్నామన్నారు. వెంకట నరసింహ పురంలో నీరంతా వాగులోకి మళ్ళిస్తున్నామన్నారు. అదే విధంగా బీసీ కాలనీ ఏరియాలో మురుగు కాల్వలను బాగు చేయిస్తున్నట్లు చెప్పారు. చెంచుల కాలనీలో కూడా కాలువలను బాగు చేయిస్తున్నా మన్నారు. ప్రజలకు ఎక్కడైనా మురుగునీటి సమస్య ఎదురైతే తమ దష్టికి తీసుకురావాలన్నారు.

గ్రంథాలయాలను ఆధునీకరించాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గ్రంథాలయ ఉద్యమానికి నిర్దిష్ట లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు అయ్యంకి పాతూరిలు శక్తివంచన లేకుండా కృషి చేయబట్టే ఆంధ్రదేశ గ్రంథాలయ ఉద్యమం దేశ స్థాయిలో విజయవంతం అయిందని ఆచార్య అయ్యంకి మురళీకష్ణ అన్నారు. గ్రంథాలయోద్యమ నేతలు అయ్యంకి వెంకటరమణయ్య 134వ జయంతి, పాతూరి నాగభూషణం 37వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక సర్వోత్తమ గ్రంథాలయంలో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనూహ్యంగా విస్తరిస్తున్న కత్రిమ మేధ ద్వారా పుస్తకాలలోని సమాచార విజ్ఞానాన్ని సులభంగా సారాంశీకరణ చేసే ప్రక్రియలు వచ్చాయని వీటి ద్వారా గ్రంథాలయ రంగం మరింత ముందుకు వెళ్ళవచ్చునన్నారు. సర్వోత్తమ గ్రంథాలయం ఉపాధ్యక్షులు డోకిపర్తి శంకర్రావు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మహనీయుల జీవిత చరిత్రలు జాతిని ప్రభావితం చేస్తాయని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు తన ప్రసంగంలో ఆంధ్రదేశ్ గ్రంథాలయ ఉద్యమ చరిత్రలో పాతూరి నిర్వహించిన నిర్మాణాత్మక పాత్రను, బహుముఖాలుగా విస్తరించిన వారి సేవామయ జీవితాన్ని వివరించారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి డాక్టర్ రావి శారద కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రంథాల ఉద్యమ పితామహునిగా, గ్రంథాలయ యాత్రల ద్వారా అయ్యంకి వారు ఆంధ్రదేశంలో నాడు కొన్ని వందల గ్రామాల్లో గ్రంథాలయాల స్థాపనకు కారకులయ్యారన్నారు అని అంటూ వారి నిస్వార్థమైన వారు త్యాగనిరతిని గ్రంథాలయ రంగంలోని వారందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, సర్వోత్తమ గ్రంథాలయ కార్యవర్గ సభ్యులు స్థానిక పౌర, విద్యా సంస్థల గ్రంథాలయాల లైబ్రేరియన్లు, గ్రంథాలయ శాస్త్ర విద్యార్థులు ఇందు పాల్గొన్నారు. తొలుత సర్వోత్తమ భవన ప్రాంగణంలోని పాతూరి విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

ఎపిసిపిడిసిఎల్ విజయవాడ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఎ.మురళీమోహన్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రస్తుత వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు, వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎపిసిపిడిసిఎల్ విజయవాడ ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఇ) ఎ.మురళీమోహన్ కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... విద్యుత్ ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖాధికారులు తెలిపిన పలు సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోకూడదన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోకూడదన్నారు. బయటపెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంట్‌కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోకూడదని తెలిపారు. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని, బట్టలు ఆరేసుకోవడానికి ప్రస్తుతం మార్కెట్‌లో ఇన్సులేషన్ వైర్లు లభిస్తున్నాయన్నారు. వాటిని వినియోగించుకోవాలన్నారు. గాలి, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోకూడదని తెలిపారు. ఇంట్లోకి వచ్చే సర్వీసు వైరు ఏమైనా ఇన్సులేషన్ పోయి పాడయితే వెంటనే సర్వీసు వైరును మార్చించుకోవాలని చెప్పారు. ఇంటికి సంబంధించిన సర్వీసు వైర్లను కానీ, వాటితో వేలాడే ఇనుపతీగలను, ఇనుప స్తంభాలను, లైన్ మీద చెట్టు కొమ్మలు పడినా వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయకూడదన్నారు. ఆక్వారైతులు ఏరియేటర్స్‌ను తాకకూడదని తెలిపారు. రైతులు వ్యవసాయ మోటార్లకు, స్టార్టర్లకు వచ్చే సర్వీసు వైర్లు ఇన్సులేషన్ పోయి పాడయితే వాటిని ముట్టుకోకుండా వెంటనే ఆ వైర్లను మార్పించాలని అన్నారు. వర్షాకాలంలో స్టార్టర్లను, వాటికి అమర్చిన డబ్బాలను తడిచినప్పుడు వాటిని ముట్టుకోవద్దన్నారు. ఇంట్లో వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తరువాతనే నీళ్ల ఉంచిన వస్తువును/బకెట్‌ను ముట్టుకోవాలన్నారు. ప్రతి కరెంట్ వస్తువుకి ఎర్త్ తప్పని సరిగా ఉండాలని, వీటన్నింటినీ తప్పని సరిగా ప్రజలు పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యుత్ సరఫరా, కరెంట్‌కు సంబంధించి ఇతర సమస్యలు ఉంటే అందుబాటులో ఉన్న లైన్‌మేన్‌ను, విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : మండలం అంబారుపేట అంగన్వాడీ కేంద్రం ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిడి జి.ఉమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థుల హాజరుశాతం, వంటగదిని పరిశీలించి పిల్లలకు ప్రభుత్వం అందజేస్తున్న మెనూ ఆమె పరిశీలించారు. పిల్లలను ఫ్రీ స్కూల్లో విద్యాబోధనపై పలు అంశాలను చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆకుకూరలు, కూరగాయల విత్తనాలు చల్లి, మొక్కలు నాటారు. అంబారుపేట ప్రాథమిక పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆమె పరిశుభ్రతపై ఆమె అసంతృప్తిని వ్యక్తం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నందిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించారు. పాఠశాలలో టాయిలెట్లను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రత్యేక అధికారిని ఉమాదేవి బాల్యవివాహాలు జరిగే నష్టాలను తెలుపుతూ బాల్యవివాహ నిరోధక చట్టంపై పలు అంశాలను తెలిపారు. ఆడపిల్లలు 18 సంవత్సరాలు, పురుషులు 21వ సంవత్సరం నిండిన తర్వాత వివాహం చేసుకోవాలని తెలిపారు. ఎంపిడిఒ విశ్వనాథ్, సిడిపిఒ భాగ్య రేణుక మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని తెలిపారు. తహశీల్దార్ సరస్వతి, అసిస్టెంట్ సిడిపిఒ కృష్ణకుమారి సూపర్వైజర్లు వెంకట్రావమ్మ, కరుణకుమారి, అంగన్వాడీ టీచర్ బేబీ రాణి జిల్లా పరిషత్ హెచ్ఎం విజయలక్ష్మి మహిళా పోలీసులు పాల్గొన్నారు.

విసన్నపేట:: విసన్నపేట మండలంలోని పుట్రేల గ్రామంలో పాఠశాలలు మరియు అంగన్వాడి స్కూలు సందర్శించిన ప్రత్యేక అధికారి పెద్ది బాబు. తదనంతరం కొండపర్వ గ్రామంలో సీజనల్ జ్వరాలు, వ్యాధులను అరికట్టేందుకు వాటి బారిన పడిన వారిని పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయకుమారి ఇఒపిఆర్డి ఝాన్సీ రాణి ఎంఇఒ సుధాకర్ పాల్గొన్నారు.

రోగులకు సత్వర వైద్యమందించాలి

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ వైద్యశాలలకు వస్తున్న రోగులకు సత్వర సేవలందించాలని తిరువూరు ఆర్డీవో కె.మాధవి సూచించారు. తిరువూరు మండలంలోని రాజుగూడెం, ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆర్డీవో బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యానికి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఫ్రైడే, డ్రై డే పాటిస్తూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోగులకు అవసరమైన రక్త పరీక్ష పరికరాలు మందులు అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య అధికారులను ఆదేశించారు. తిరువూరు జడ్పీ బాలుకోన్నత పాఠశా లలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహాన్ని కూడా తనిఖీ చేశారు. హాస్టల్ నిర్వహణ తీరును, విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాలలో తయారుచేస్తున్న భోజనాలను కూడా పరిశీలించారు. మెనూ ప్రకారం బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని వార్డన్‌ను అర్‌డిఒ ఆదేశించారు.

సైబర్ క్రైమ్‌పై అవగాహన

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ వెస్ట్ డివిజన్ పరిధిలో భవానీపురంలో ఉన్న ఎస్.ఆర్ కాలేజీలో భవానీపురం పోలీస్ స్టేషన్ సిఐ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులను ఉద్దేశించి సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ వెస్ట్ ఎసిపి మురళీకృష్ణారెడ్డి, భవానీపురం సిఐ ఉమామహేశ్వరావు, సైబర్ క్రైమ్ సిఐ శ్రీను, ఎస్ఐ మూర్తి, భవానీపురం ఎస్ఐ ఎల్.ప్రసాద్ హాజరయ్యారు.

కరాటేలో శ్రీ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ గౌతమ్ హైస్కూల్ విద్యార్థుల అభినందన సభ బుధవారం స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ ఎన్.సూర్యారావు అధ్యక్షత వహించి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ నెల 21న చెన్నైలోని మాన్ఫర్డ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఛాలెంజర్స్ కప్ ఇంటర్నేషనల్ ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని కుంతె, కటాష్ పోటీల్లో బహుమతులను కైవసం చేసుకున్న విద్యార్థులను అభినందించారు. కుంతెలో ఒ.దుర్గాశేషు ద్వితీయ బహుమతి, కటాష్‌లో తృతీయ బహుమతి సాధించాడు. పి.ఆశ్రితా రత్నశ్రీ, ఐ.యషిత, జి.కావ్య కుంతెలో ద్వితీయ, కటాష్‌లో తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు.

'అధికారం' చర్చా వేదిక కరపత్రాల ఆవిష్కరణ

జగ్గయ్యపేట: ఎస్.సి, ఎస్ టి, బి సి, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ పట్టణంలో ఉక్కు కళావేదిక లో జరిగే "అధికారం" చర్చా వేదిక కరపత్రాలను బుధవారం పట్టణంలోని సీతారాంపురం బహుజన సమాజ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాస్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణ చంద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిసిపి జె పూర్ణచంద్ర రావు, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి ఫరం జ్యోతి, మాజీ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అడిషనల్ డైరెక్టర్ ఎల్వి వందన కుమార్ పాల్గొంటారని కాబట్టి జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం రాష్ట్ర నాయకురాలు పోలంపల్లి రాధ, నాయకులు వల్లూరి వెంకటేశ్వర్లు, తాళ్ళూరి దుర్గా, తోటకూర ఆదినారాయణ, పొల్ల రాజా, క్రిస్టియన్ మైనారిటి నాయకులు వేల్పుల సురేష్, ప్రముఖ విద్యావేత్త కే.వి .రత్నం పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - నందిగామ : విద్యారంగంలో వివిధ సమస్యలపై జిల్లా శాఖ పిలుపుమేరకు బుధవారం నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్యకు యుటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.కృష్ణయ్య, నందిగామ మండల అధ్యక్షుడు ఎం.వి.ఎస్.ఎన్.బెనర్జీ, ప్రధాన కార్యదర్శి చిన్నం నరసింహారావు, జిల్లా కార్యదర్శి బి రమణయ్య, జిల్లా కౌన్సిలర్ కుంచం లక్ష్మీనారాయణ , జిల్లా పూర్వ కోశాధికారి ఎం వెంకటేశ్వరరావు , నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

డివైఇఒ వెంకటప్పయ్యకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్‌బిఆర్‌సి అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులు వై.రఘువంశీకి డాక్టరేట్ ప్రధానమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిట్ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాటా అప్రాచెస్ ఫర్ అన్సరటైంటీ స్టేట్ ఎస్టిమేషన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఈ పీహెచ్డీని ప్రధానం చేశారన్నారు. ఈ పరిశోధన డిస్ట్రిబ్యూషన్ సిస్టం స్టేట్ ఎస్టిమేషన్‌లో ఉన్న అనుచితులకు డీప్ లెర్నింగ్ మోడల్స్‌లో సహాయపడు తుందన్నారు. ఈ పరిశోధన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్, తీపర్తి నిట్ ఆంధ్రప్రదేశ్ పరివేక్షణలో జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం సిబ్బంది రఘువంశీని అభినందించారు.

తొలి త్రైమాసికంలో రూ.1,719 కోట్ల నికర లాభాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ఫలితాలను ఐడిబిఐ బ్యాంక్ ప్రకటించింది. బ్యాంక్ లాభం రూ.1,719 కోట్లుగా ఉండగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 40శాతం బలమైన వృద్ధిని నమోదు చేసిందని బ్యాంక్ ఇన్‌ఛార్జి డి.నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్వహణ లాభం రూ.2,076 కోట్లుగా ఉందని, మొత్తం వడ్డీ రాబడి 4.18 శాతం వద్ద నమోదు అయిందని తెలిపారు. కాగా, క్యూ1-2024లో రూ.3,998 కోట్ల నుంచి క్యూ1-2025లో నికర వడ్డీ ఆదాయం రూ.3,233 కోట్లుగా ఉందన్నారు. ఏడాది నుంచి ఏడాదికి 209 బిపిఎస్ వృద్ధితో సిఆర్‌ఎఆర్ 22.42 శాతం వద్ద ఉందగా,. ఆస్తులపై రాబడి 1.83 శాతంగా ఉందని పేర్కొన్నారు.

గెలాక్సీ వాచ్ ముందస్తు బుకింగ్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తమ సరికొత్త గెలాక్సీ బడ్స్ 3, గెలాక్సీ బడ్స్ 3 ప్రో, గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా స్మార్ట్‌వాచ్‌లను ముందస్తు (ప్రీ) ఆర్డర్ చేసే వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌లను ప్రకటించినట్లు సంస్థ ఇంఛార్జి ఎం.రాజా రావు తెలిపారు. ఎం.జి. రోడ్డులోని షోరూమ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ప్రతి ఒక్కరికీ సమగ్రమైన వెల్‌నెస్ అనుభవాలను అందించనికి రూపొందించ బడిన వేరబల్ పరికరాల ద్వారా మరింత మందికి గెలాక్సీ ఏఐ శక్తిని గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా విస్తరింపజేస్తాయన్నారు. గెలాక్సీ వాచ్ 7ని ముందుగా బుక్ చేసుకునే కస్టమర్‌లు రూ.8వేల విలువైన మల్టీ బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా రూ.8వేల విలువైన అప్‌గ్రేడ్ బోనస్ పొందుతారని తెలిపారు. గెలాక్సీ వాచ్ అల్ట్రాని ముందుగా బుక్ చేసుకునే కస్టమర్‌లు రూ.10 వేలు విలువైన మల్టీ బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా రూ.10 వేలు విలువైన అప్‌గ్రేడ్ బోనస్‌ను పొందవచ్చని తెలిపారు.